15వ రోజుకు చేరిన విద్యార్థులు ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థులు

ఏజీవర్సిటీ: ఉద్యానవన విశ్వవిద్యాలయాలకు చెందిన 100 ఎకరాల భూమిని హైకోర్టు నూతన భవనాలకు కేటాయించవద్దని ఇందుకు సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 55 ను రద్దు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యార్థులు చేస్తున్న ధర్నా 15వ రోజుకు చేరుకుంది. వీరికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యానవన భూములపై అశ్రద్ధ వహిస్తే తీరని నష్టం వాటిలుతుందని రాష్ట్ర వ్యవసాయ రంగానికి భవిష్యత్తులో పరిశోధనలు, నూతన వంగడాల ఆవిష్కరణలకు ఇది చెంపపెట్టులాంటిదని ప్రభుత్వం ఈ నిర్ణయాని వెనక్కి తీసుకోవాలని లేకుంటే ఆందోళన బాట పట్టాల్సివస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కొట రమేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్ ఎం.స్టాలిన్, వేణు ప్రకాశ్, యూనివర్శిటి విద్యార్థి నాయకులు రాజ్‌కుమార్, శ్రీజ, శంకర్, వంశి, అరవింద్, మధుకర్, శివజ్యోతి ,నవీన్, విక్రమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కల్యాణలక్ష్మి పథంతో పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నలా.. మామయ్యలా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకం అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని మరింత పకడ్బందిగా కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా 104 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, వైస్‌చైర్మన్ బండిగోపాల్ యాదవ్, ఎంపీపీ జయమ్మ, జెడ్పీటీసీ తన్వీరాజు, కౌన్సిలర్లు అజయ్, మేకల వెంకటేష్, వై.కుమార్, రేఖ, జహంగీర్‌ఖాన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాలలో రాణించాలి



బాలికల దినోత్సవంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ శ్రీకాంత్‌రావు

మణికొండ: ఇప్పటి బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే వారు అన్ని రంగాలలో రాణించటంతో పాటు రాబోయే సమాజాన్ని బలంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని నార్సింగి కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుకుంటున్న బాలికలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. వారికి విద్యతో పాటు ఆటపాటలు, కరాటే లాంటి వాటిల్లో శిక్షణ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడిలు పాల్గొన్నారు.

డీసీ రవి కుమార్ జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు, సిబ్బంది

అత్తాపూర్: రాజేంద్రనగర్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రవి కుమార్ జన్మదిన వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో సహచర ఉద్యోగుల మధ్య జరుపుకున్నారు. రాజేంద్రనగర్ ఏసీపీ కృష్ణ మోహన్, కబీర్, ఉద్యోగులు రమేశ్, కరణ్ తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

భాషల వెనుక వ్యవస్థీకృత నిర్మాణం

ప్రొఫెసర్ పద్మశ్రీ అన్విత అబ్బి

రాయదుర్గం: భాష అనేది విజ్ఞాన భాండాగారమని కెనడాలోని సైమన్ ఫ్రెజర్ యూనివర్శిటీ లింగ్విస్టిక్స్ ప్రొఫెసర్ పద్మశ్రీ అన్వితా అబ్బి తెలిపారు. గచ్చిబౌలి ఉర్దూ విశ్వవిద్యాలయంలో మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ చైర్ ఆధ్వర్యంలో 'పర్యావరణ వైవిధ్యం భాష అండ్ సంస్కృతి' అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాసంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్వితా మాట్లాడారు. భాష అనేది అర్థం చేసుకోవడానికి, విశ్లేషించడానికి సహాయపడే సాధనమన్నారు. అన్ని భాషల వెనుక ఒక వ్యవస్థీకృత నిర్మాణం ఉంటుందని తెలిపారు. మనదేశంలో కనీసం 800 నుంచి 1000 భాషలు ఉన్నాయని, ఆయా భాషలలో ఉన్న సంస్కృతి గొప్పవని చెప్పారు. భాషావేత్తలను స్పీచ్ డిటెక్టివ్‌లుగా అభివర్ణించారు. మాతృభాషల ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ చాలా మంది పాఠశాలలకు వెళ్లకుండానే సొంత భాషను నేర్చుకోవడం గొప్పవిషయమన్నారు. భాషావేత్తల కృషిని ఈ సందర్భంగా ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ అభినందించారు. కార్యక్రమంలో 'మనూ' ఓఎస్‌డీ-1 ప్రొఫెసర్ షగుఫ్తా షాహీన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్, మౌలానా కలామ్ ఆజాద్ చైర్ ప్రొఫెసర్ సయ్యద్ ఇంతియాజ్ హస్నైన్, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యావేత్తలు సన్నద్ధం కావాలి

రాయదుర్గం: వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో విద్యావేత్తలను సన్నద్ధం చేయాలని న్యూఢిల్లీలోని యునెస్కో ప్రాంతీయ కార్యాలయ సోషల్ అండ్ హ్యూమన్ సైన్సెస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఐశ్వర్య సెహగల్ పేర్కొన్నారు. గచ్చిబౌలి హెచ్‌సీయూలో యునెస్కో చైర్ ఇన్ వల్నరబిలిటీ స్టడీస్, తిరుచిరాపల్లిలోని హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో 'సంక్షోభ సాహిత్యాన్ని చదవడం, పరిశోధించడం' అనే అంశంపై ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఐశ్వర్య ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ.. ప్రపంచ పౌరసత్వం, భాగస్వామ్య మానవత్వపు భావాన్ని పెంపొందించే క్రమంలో విద్య కీలకంగా మారిందన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఎఫ్‌డీపీ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు.

శిథిలావస్థలో వాటర్ ట్యాంక్

పట్టించుకోని అధికారులు



ట్యాంక్ బీమ్‌లో తుప్పపట్టిన ఇనుము



కుంగి విరిగిపోయిన వాటర్ ట్యాంక్ మెట్లు

మైలార్‌దేవ్‌పల్లి: ప్రమాదకరంగా మారి శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకు. గత పది 15 సంవత్సరాల నుంచి వాడుకలో లేని వాటర్ ట్యాంకును అధికారులు కూల్చలేక పోతున్నారు. స్థానిక ప్రజలు అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పెడచెవిన పెడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం, టీఎన్జీవోస్ కాలనీకి మధ్య 60 అడుగులతో 1980వ సంవత్సరంలో 10లక్షల లీటర్ల సామర్థ్యంగల మంచి నీటి ట్యాంకు నిర్మించారు. ఈ ట్యాంకుకు కాటేదాన్ ట్యాంక్ నుంచి నీటిని పంపింగ్ చేసేవారు. ఈ ట్యాంకు ద్వారా టీఎన్జీవోస్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, పద్మశాలిపురం, బమ్రుబన్ కాలనీలకు నీరు అందించేది. గత 20 సంవత్సరాల క్రితం ట్యాంకు లీకేజీ కావడంతో, అధికారులు కాటేదాన్ నుంచి పైపుల ద్వారా మంచినీటిని ప్రజలకు అందించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మధుబన్ కాలనీలో 90 లక్షల గ్యాలన్ల సామర్థ్యంతో నూతన వాటర్ ట్యాంకు నిర్మించారు. ప్రస్తుతం ఆ వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవం కాకుండానే ప్రజలుకు నీరు అందిస్తున్నది. పద్మశాలిపురంలోని శిథిలావ్యవస్థలో ఉన్న వాటర్‌ట్యాంకు ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వాటర్ ట్యాంకును వెంటనే కూల్చివేసి ఆ స్థలంలో ప్రజలకు ఉపయోగపడే పార్కు ,లేదా ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వెంటనే కూల్చివేయాలి..



మా ఇంటి ముందు ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంకును వెంటనే కూల్చివేయాలి. ప్రమాదం చోటు చేసుకోకముందే కూల్చివేస్తే బాగుంటుంది. ప్రక్కనే ఉన్న భవనాలపై పడే అవకాశం ఉన్నది. గతంలో అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కూలుస్తాం అంటు వెళ్లిపోయారు. ఇప్పటి వరకు కూల్చలేదు. అధికారులు స్పందించాలని కోరుతున్నాం.

-మునుగపాటి చంద్రయ్య-పద్మశాలిపురం వాస్తవ్యులు

అధికారుల దృష్టికి తీసుకెళ్తాను..



శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకును ఎప్పటికైన కూల్చివేయాలి. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. ప్రమాదం జరుగక ముందే ట్యాంకును కూల్చివేయడానికి కృషి చేస్తాను.

- వినాయక్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ జలమండలి మేనేజర్

అవిశ్వాస తీర్మానం ఎందుకు: ఎమ్మెల్యే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

బండ్లగూడ: అవిశ్వాసం వీడి, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి. అజ్ఞాతంలో ఉండి సాధించేది ఏముందని అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ అవిశ్వాస తీర్మానంపై మంగళవారం బండ్లగూడ జాగీర్ మేయర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి నష్టం జరిగే విధంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. అవిశ్వాసానికి గల కారణాలను చెప్పండి. ఎమ్మెల్యే, ఎంపీకి కూడా సమాచారం తెలుపకుండా 6 నెలల కోసం ఎందుకు అవిశ్వాస తీర్మానం పెట్టవలసి వచ్చింది, డబ్బుల కోసం ఆశపడి ఇలాంటి అవినీతి రాజకీయాలు చేయడం బాధకరం. మేయర్ మహేందర్‌గౌడ్‌పై ఆరోపణలు ఉంటే నా దృష్టికి తెలుపవలసింది, ఎక్కరిద్దరూ కార్పొరేటర్లు ప్రోత్సహించడంతో మిగితా కార్పొరేటర్లు కూడా వారి మాటలు నమ్మి ప్రలోభాలకు గురవుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇప్పటికైనా అజ్ఞాతం వీడి వస్తే చర్చించుకొని ఏమైన సమస్యలు ఉంటే పరిష్కరిద్దామని కార్పొరేటర్లకు అల్టిమేటం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, పార్టీ అధ్యక్షుడు సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, శ్రీలత, పద్మావతి నాయకులు రామేశ్వర నర్సింహ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నార్సింగిలో ముగిసిన మల్లన్న ఉత్సవాలు



రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, నార్సింగి మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, తదితరులు

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ మల్లిఖార్జునస్వామి కల్యాణ మహోత్సవాలు ముగిశాయి. ఈ నెల 20వ తేదీన మొదలైన ఉత్సవాలలో చివరి రోజనై మంగళవారం ఉదయం గ్రామం నుంచి భక్తులు సామూహికంగా గంపలతో దేవాలయానికి చేరుకుని అక్కడే ముందుగా రేణుక ఎల్లమ్మ కల్యాణం, అనంతరం బోనాలను అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి కల్యాణాన్ని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు, నార్సింగి మాజీ సర్పంచ్ కె.ప్రసన్న అశోక్‌యాదవ్ దంపతులు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులంతా బోనాలను సమర్పించారు. చివరి రోజు అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ కమిషనర్ బి.సురేందర్ రెడ్డిలు దర్శించుకున్నారు. కల్యాణమహోత్సవంలో కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్, నాయకులు వినోద్‌కుమార్, దశరథయాదవ్, రాము, వేణుగౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం



ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: నియోజకవర్గం ఎమ్మెల్యేగా టి.ప్రకాశ్‌గౌడ్ 4వ సారి ఎన్నికై న సందర్భంగా కుల్కల్ మైసమ్మ దేవాలయంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పడమటి శ్రీధర్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని తన గెలుపు కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, సీనియర్ నాయకులు కె.జీవన్‌దాస్, ఎం.ప్రభాకర్ రెడ్డి, ఎస్.సత్యనారాయణ రెడ్డి, కె.రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ, మోహన్ రావు, బి.శ్రీధర్ రెడ్డి, ఎస్.శ్రీధర్ రెడ్డి, కె.వెంకట్ రెడ్డి, ఎస్.వెంకట్ రెడ్డి, వినోద్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ధర్మారెడ్డి, బి.కుమార్, నర్సింగ్ రావు, మాచర్ల సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావసరాలకు తగ్గట్టుగా బడ్జెట్ ఉండాలి



బడ్జెట్ కేటాయింపులను అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ప్రజల అవసరాలను తీర్చేలా వార్షిక బడ్జెట్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. మంగళవారం ఆమె మణికొండ మున్సిపాలిటీ అధికారులతో బడ్జెట్ రివ్యూ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో ఉన్న ప్రజల ప్రధాన సమస్యలు, వాటికి కేటాయించనున్న నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేటాయింపులపై కమిషనర్ కె.ఫల్గుణ్‌కుమార్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ దివ్యజ్యోతి, మేనేజర్ బీఎస్‌కే రమేష్, టీపీఎస్ మణిహారిక, జేఏఓ వీరస్వామి, ఈఈ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



మణికొండ: పుప్పాల గూడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కులీకుదుబ్ షా కాలనీ, స్కైలా గేటెడ్ కమ్యూనిటీ, పెంటయ్య నగర్, కేఎస్ఆర్ హిల్స్, డైమండ్ హిల్స్, వినాయక్‌నగర్ ఫేజ్-2 కాలనీలో ఉదయం 10గంటల నుంచి 11 గంటల వరకు, గ్రీన్‌స్పేస్, ఏజీఎల్, బీఆర్‌సీ, వినాయకనగర్, సాయిగౌతమ్ కాలనీ, సాయి చంద్రకాలనీ ప్రాంతాలలో ఉదయం 11గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కేపీఆర్ కాలనీ, పోచమ్మ కాలనీ, మణికొండ గార్డన్ కాలనీలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ జ్ఞానేశ్వర్ తెలిపారు.విద్యుత్ వైర్లకు సమీపంలోని చెట్ల కొమ్మలను తొలగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

రాజేంద్రనగర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. బుద్వేల్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని టీచర్స్ కాలనీ, న్యూ గ్రీన్‌సిటీ, బుద్వేల్ విలేజ్, బంగారు మైసమ్మ ఏరియా, జన చైతన్య-3, సాయి కృష్ణ కాలనీ, భగవత్‌గూడ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

మణికొండ టౌన్‌ప్లానింగ్ అధికారి నియామకం

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారిగా సంతోష్‌సింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆదేశాలు రావటంతో ఆయన మంగళవారం విధుల్లో చేరారు. గతంలోను ఆయన మణికొండ టీపీఓగా పనిచేశారు. మణికొండ లాంటి మున్సిపాలిటీకి అనుభవజ్ఞుడైన అధికారి కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం నుంచి బదిలీ చేసింది. ఇప్పటి వరకు మణికొండ, నార్సింగి, వికారాబాద్ మున్సిపాలిటీలకు కలిపి టీపీఎస్‌గా పనిచేస్తున్న మణిహారికను రెండు మున్సిపాలిటీలకు పరిమితం చేయటంతో పాటు మణికొండలో రోడ్ల వెడల్పు అధికారిగా బాధ్యతలు అప్పగించినట్టు కమిషనర్ కె.ఫల్గుణ్‌కుమార్ తెలిపారు.

వృద్ధుడి అదృశ్యం



అబ్దుల్ గఫార్ (ఫైల్)

అత్తాపూర్: ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిన ఓ వృద్ధుడు కనిపించకుండా పోయిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్సై హర్షద్‌అలీ తెలిపిన వివరాల ప్రకారం ... హసన్‌నగర్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ గఫార్ (77) ఈ నెల 21వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పకుండా బయటికి వెళ్లాడు. అనంతరం తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రాంతాలు, బంధువుల వద్ద వాకబు చేయగా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

నేటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

మాదాపూర్: శిల్పారామంలో నేటి నుంచి ఐదు రోజుల పాటు వాగ్గేయకారులు శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. కర్ణాటక సంగీత సంప్రదాయంలో కృతులు, దివ్యనామ సంకీర్తనలు, పంచరత్న కీర్తనల ఆలాపన ఉంటుందన్నారు. సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంఫీ థియేటర్‌లో కచేరీలు ఉంటాయని నిర్వాహకులు చెప్పారు.

'సెంట్రింగ్ కాంట్రాక్టర్స్' డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్

మైలార్‌దేవ్‌పల్లి: జీవితంలో కష్టపడి పని చేసే వారికి చేయుతనిస్తానని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. మధు అన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ జోన్ భవన నిర్మాణ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డైరీని సీఐ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. కష్టపడి పైకి వచ్చే వారికి మా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. సంఘం నుంచి సామాజిక సేవలను చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అశోక్, కోషాధికారి ఎస్. బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

ఎంజీఐటీకి 'ఏ' రేటింగ్



ఏ రేటింగ్ ధృవపత్రాన్ని చూపుతున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మణికొండ: ఎన్‌పీటీఈఎల్, ఐఐటీ మద్రాస్ నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షల్లో గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించటంతో కళాశాలకు ఏ రేటింగ్ దక్కిందని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం జూన్- డిసెంబర్ సెమిస్టర్ పరీక్షల నేపథ్యంలో ఆన్‌లైన్ పరీక్షలలో 262 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అందులో 73మంది టాపర్లుగా, 10 మంది గోల్డ్ మెడల్‌లు, 107 మంది సిల్వర్, 85మంది ఎలైట్ పత్రాలను పొందారని వివరించారు. విద్యార్థుల ప్రతిభకు మెచ్చి తమ కళాశాలకు సదరు సంస్థలు ఏ రేటింగ్ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, సీఎస్ఈ హెచ్‌ఓడీ డాక్టర్ సీఆర్‌కే రెడ్డి, ఎన్‌పీటీఈఎల్ స్పాక్ డాక్టర్ శ్యామ్‌సుందర్‌లు పాల్గొన్నారు.

వైకుంఠధామంలో మౌలిక వసతులు కల్పించండి



మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేస్తున్న జనార్ధన్

శంషాబాద్: పట్టణంలోని రింగ్‌టౌన్ వైకుంఠధామంలో మౌలిక వసతులు కల్పించాలని సంఘసేవకులు, మాజీ సైనికుడు జనార్ధన్ విన్నవించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మకు వినతి పత్రం అందజేశారు. వైకుంఠధామంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

చదువులతో పాటు క్రీడలు అవసరం



పథకాలు సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: విద్యార్థినీలు విద్యతోపాటు క్రీడలలో కూడా ఉత్సాహం చూపించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఖేల్ ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ లీగ్ -2024 పోటీలలో పాయింట్ ఫైట్, కిక్‌లైట్ పోటీలలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన గుత్తి సౌమ్య బంగారు, సిల్వర్ పతకాలు సాధించింది. మంగళవారం కార్పొరేటర్ నివాసంలో క్రీడాకారినితో పాటు కోచ్ నిఖిలేష్ రెడ్డిలను అభినందించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందువరుసలో నిలుస్తానని అన్నారు. నేటి యువత చదువుతో పాటు వారు అనుకున్న అన్ని రంగాలలో ఉత్తమ ప్రతిభను కనబర్చి తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలని విద్యార్థులను కోరారు.

బాలరాముడిని దర్శించుకున్న భక్తులు



అయోధ్య బాలరామున్ని దర్శించుకున్న గండిపేట మండల భక్తులు

మణికొండ: అయోధ్యలో ప్రతిష్ఠాపన పూజలు పూర్తి చేసుకున్న శ్రీ బాలరాముడిని గండిపేట మండల వాసులు మంగళవారం దర్శించుకున్నారు. ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో సోమవారం పాల్గొని మంగళవారం మొదటి దర్శనం చేసుకున్నామని బీజేపీ నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి శివరాజ్, నాయకులు వినేష్‌బాబు, దీపక్,యశశాంక్, మణికొండ నాయకులు శివకుమార్, సుమిత్ సింగ్, ఉప్పల్ స్వామి, మహేందర్ తదితరులు పేర్కొన్నారు.


నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



సుభాస్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యూత్ సభ్యులు

అత్తాపూర్: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా హైదర్‌గూడ సుభాష్‌చంద్రబోస్ వద్ద నేతాజీ యూత్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల కతీతంగా మహనీయుడికి ఘనంగా నేతాజీ యూత్ అధ్యక్షుడు సులిగే వెంకటేశ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత, కె.సుభాష్ రెడ్డి, ఎం.రామేశ్వర్ రావు, ఎం.కొమురయ్య, ఎం.మల్లారెడ్డి, వనం నరసింహ, బి.హరినాథ్, ఎస్.రవీందర్, కె.సుధాకర్ రెడ్డి, సిద్దేశ్వర్, బి.రమేశ్, ఎం.చిన్న, ఎస్.వాసు, రాజేందర్, శ్రీశైలం, బాలకృష్ణ, శివ కుమార్, హనుమంత్ రెడ్డి, ఎం.శ్రీను, ఏ.హరి, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి: ఆంగ్లేయ సైన్యాన్ని గడగడలాడించిన ధైర్యశాలి నేతాజీ సుభాస్ చంద్రబోస్ అని నవయువయూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ. కుమారస్వామి కొనియాడారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్‌లో నేతాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ..దేశ స్వతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయసాధనకు నేటి యువత కృషిచేయాలని కోరారు. ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, మురళి ఉన్నారు.



నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9553955684
9010221230